# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 29 ఆగస్టు 2025



# ఘనంగా కలెక్టర్ పమేలా సత్పతి జన్మదిన వేడుకలు

**జిల్లా కలెక్టర్ జన్మదినం సందర్భంగా టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ**



**కరీంనగర్, ఆగస్టు 28(నినాదం)** జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ జన్మదిన వేడుకలు కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, టీజీవో జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీ చరణ్ జేఏసీ కన్వీనర్ ఆధ్వర్యంలో టీఎన్జీవోలు, టీజీవోలు కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో కేక్ కట్ చేయించి, పూల బొకేలు, వెంకటేశ్వర స్వామి ప్రసాదం, కండువాలు, వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. లాంగ్ లీవ్ కలెక్టర్ మేడమ్ నినాదాలతో కార్యాలయం మారుమోగింది. అదే విధంగా టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతుల వితరణ కార్యక్రమం కూడా జరిగింది. ఈ సందర్భంగా ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఎల్లప్పుడూ సేవాభావంతో, క్రమశిక్షణతో, ప్రజా అనుకూల నిర్ణయాలతో ముందుండే అధికారి. కలెక్టర్ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని మనసారా ఆ భగవంతున్ని కోరుకుంటున్నాము అని ఆకాంక్షించారు. మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అన్న నినాదంతో, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను ఎంచుకోవాలని ఉద్యోగ నాయకులు పిలుపునిచ్చారు. తదనంతరం ఉద్యోగుల సమస్యలను గుర్తుచేస్తూ, పెండింగ్ సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కారం కావాలని విఘ్నేశ్వరుని ప్రార్థించారు

ఈ కార్యక్రమంలో టీఎన్జీవోలు, టీజీవోలు, జేఏసీ నాయకులు, అధికారులు,అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ ఏవో గడ్డం సుధాకర్, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, నాగుల నరసింహస్వామి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, గూడ ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయుల చంద్రశేఖర్, డాక్టర్ అరవింద్ రెడ్డి, రామ్మోహన్, రాజేశ్వరి, రాజేష్ భరద్వాజ్, గంగారపు రమేష్, అనిల్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం విజయ్ కిషన్, రోహిత్, మహేందర్ రెడ్డి తదితర ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**హుస్నాబాద్ అక్కన్నపేట ఆగస్టు 28 (నినాదం) :** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అక్కన్నపేట ఎస్ఐ చాతరాజు ప్రశాంత్ అన్నారు. గురువారం అక్కన్నపేట మండల కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రకరకాలుగా మోసాలకు పాల్పడుతున్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్ లో వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని, అలా చేస్తే బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులు ఖాళీ చేస్తున్నారన్నారు. అలాంటి ఏవైనా జరుగుతున్నప్పుడు లోను కాకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 28 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ దేవేందర్ నగర్ తహసిల్దార్ కార్యాలయం ప్రధాన రహదారి గుంతల మయంగా మాండంతో వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నేల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని స్థానికులు మర్యాదపూర్వకంగా కలిసి రోడ్డు పరిస్థితిని వివరించారు. స్పందించిన కులం హనుమంత రెడ్డి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక నిధుల పథకం నుండి సీసీ రోడ్డు నిర్మాణం కొరకు రూ.34 లక్షల రూపాయలు మంజూరు చేయించి గురువారం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవరెడ్డి, రాష్ట్ర జాయింట్ కన్వీనర్ సమీర్ ఖాన్, నియోజకవర్గ మైనార్టీ విభాగం వర్కింగ్ చైర్మన్ అమీర్ అలీ, డివిజన్ ??అధ్యక్షులు ఎండి .లాయక్ , రియాజ్, అబ్దుల్ కలామ్, బాబుఖాన్, నూరోద్దీన్, మహమూద్, కాయమ్ అలీ, జలాల్, వాలి, యాదగిరి, అంజాద్, షఫీ, ముంతాజ్, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**



**కరీంనగర్, ఆగస్టు 28(నినాదం) :** కురుస్తున్న భారీ వర్షాల పట్ల నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, సానిటేషన్, డిజాస్టర్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకు కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, సానిటేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కురుస్తున్న భారీ వర్షాల పై సుదీర్ఘంగా చర్చించి నగర వ్యాప్తంగా ఉన్న పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వర్షాల నేపథ్యంలో నగరపాలక సంస్థ ద్వారా చేపట్టాల్సిన చర్యలు, తీస్కోవల్సిన జాగ్రత్తలు, నగర ప్రజల రక్షణ తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేస్తూ, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, వాతావరణ సూచనల మేరకు కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ వరద నీరు నిలవ కుండా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ప్రధానంగా డీఆర్ఎఫ్ బృందాలు తగిన పరికరాలతో సిద్దంగా ఉండి షిఫ్టుల వారిగా సహాయక విధులు నిర్వర్తించాలని అన్నారు. వరదలతో ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీస్కోవాలని సూచించారు. ఇంజనీరింగ్, సానిటేషన్, టౌన్ ప్లానింగ్, డీజాస్టర్ అధికారులు అలర్ట్ గా ఉండి విధుల్లో నిమగ్నం కావాలని అన్నారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు జేసిబి యంత్రాలతో పాటు ఇతర వాహానాలను సిద్దం చేస్కోవాలని అన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించి... సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రధాన డ్రైనేజీల్లో సిల్ట్ ఉంటే తొలగింపు చర్యలు చేపట్టాలని డ్రైనేజీల్లో ఫుట్ పాత్ చాంబర్ల వద్ద చెత్త పేరుకుపోకుండా చూడాలని చెత్త చెదారంను వరద నీరు సులువుగా వెల్లేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో యూజీడి చాంబర్స్ శిథిలావస్థ స్థితిలో ఉంటే గుర్తించాలన్నారు. యూజీడీ చాంబర్స్ శిథిలావస్థ సంబంధించిన రిపోర్ట్ అందించాలని అన్నారు. యూజీడి చాంబర్స్ సమస్యలు లేకుండ చూస్కోవాలని కోరారు. పారిశుద్య విభాగం అధికారులు రోజు వారి పారిశుద్య పనులు యదావిధిగా చేపడుతూనే వరద నీరు ఎక్కడ నిలువకుండ చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. డివిజన్ వారిగా డ్రైనేజీలను శుభ్ర పరుస్తూ, ప్లాస్టిక్ బాటిల్స్, కొబ్బరి బొండాల చెత్త డ్రైనేజీల్లో పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. ఫుట్ పాత్ డైనేజీల వెంట్స్ ను ఓపెన్ చేసి ఉంచాలని వెంట్స్ వద్ద కూడ చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధానంగా డివిజన్ లలో ఖాళీ స్థలాల్లో ఎక్కడ చెత్త చెదారం లేకుండా శుభ్రపరిచేలా చర్యలు తీస్కోని.... ఖాళీ స్థలాల్లో నీరు నిలిస్తే తొలగించాలని అన్నారు. ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి వాటిని శుభ్రపరుచుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతే కాకుండా ఆంటీ లార్వా ఆక్టివిటి చర్యలను చేపట్టాలన్నారు. వరద నీటిలో దోమల లార్వాల పెరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరద నీటితో ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టి ప్రజల రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. టౌన్ ప్లానింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండి డిలాబరేటేడ్ అలాంటి నివాస గృహాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి పూర్తి శిథిలావస్థ స్థితిలో ఉన్న నివాస గృహాలను తొలగించాలని అన్నారు. మెప్మా అధికార సిబ్బంది సమన్వయం తో నగర వాప్తంగా రోడ్ల పై ఉండే నిరాశ్రయులను గుర్తించి వారిని నైట్ షెల్టర్ కు తరలించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ వేణు మాధవ్, ఎస్ ఈ రాజ్ కుమార్, ఈఈలు యాదగిరి, సంజీవ్ కుమార్, ఏసిపిలు వేణు, శ్రీధర్, డీఈలు, సానిటేషన్ సూపర్ వైజర్లు, డిజాస్టర్ అధికారులు ఏఈలు, టీపిఎస్ లు, టీపిబివో లు, సానిటేషన్ ఇన్ స్పెక్టర్లు పాల్గొన్నారు.



## విద్యుత్ పోరాట అమరవీరుల బలిదానమే
# రైతులు, పేదలకు ఉచిత విద్యుత్

**సిపిఎం జిల్లా కార్యదర్శి పి సత్యం**

**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 28 (నినాదం) :** సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ సభ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షతన షాపూర్ నగర్ కార్యాలయంలో విద్యుత్ పోరాట అమరవీరులు విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామిల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 2000 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ముగ్గురు అమరుల్కె 25 సంవత్సరాలు కావస్తున్నది. ఆ ఉద్యమం ఫలితంగా దాదాపు 2 దశాబ్దాల పాటు విద్యుత్ చార్జీల పెంపుకు ఏ ప్రభుత్వం సాహసించలేదు. ఆరోజు వాళ్ళు చేసిన ప్రాణత్యాగంతోనే ఈరోజు రైతులు, పేదలకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నారని పేర్కొన్నారు. విద్యుత్ పోరాట అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం అంటే ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారి స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో పాలక ప్రభుత్వాలపై అమరుల స్ఫూర్తితో ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, లింగస్వామి, మండల కమిటీ సభ్యులు అంజయ్య, స్వాతి, తిమ్మప్ప, మధు, ఖలీల్, చంద్రకాంత్, విజయ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలలో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్, ఆగస్టు 28 నినాదం) :** భారీ వర్షాల కారణంగా మల్కాజ్గిరిలో ముంపు ప్రాంతాలలో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి శ్రీనగర్ కాలనీలోఅధికారులతో కలిసి మల్కాజిగిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని ఈస్ట్ ఆనంద్ బాగ్‌లోని శ్రీనగర్ కాలనీలో నెలకొన్న ముంపు డ్రైనేజీ సమస్యలపై శాశ్వత పరిష్కారం కోసం ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో కలిసి జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు.లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజీ నీరు నిలిచిపోకుండా ఉండేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే, సమస్యను స్థలంలోనే పరిశీలించి తగిన పరిష్కార మార్గాలను చూడాలని అధికారులకు ఆదేశించారు.అధికారులతో కలిసి పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో తమకు పూర్తి కట్టుబాటు ఉందని ఎమ్మెల్యే తెలిపారుఈ కార్యక్రమంలో రైల్వే శాఖ నుండి ప్రాంజల్,కేసరి వాణి, బ్రహ్మానందం, అన్వర్ అహ్మద్, జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్, జలమండలి జనరల్ మేనేజర్ సునీల్, డీజీఎం ఆశ్రిత, బిఆర్ఎస్ నాయకులు జేపీసీ వెంకన్న, మురుగేష్, చిన్న యాదవ్, నవీన్ యాదవ్, శ్రీధర్ మేరు, హేమంత్ పటేల్, సూర్య ప్రకాష్, వేణు, శ్రీధర్, శ్రీనివాస్, వెంకటేష్ రాజు, వాసు .స్థానిక కాలనీవాసులు నయీం, రఫీక్, మోయిన్, రజిని, వైశాలి, సునీత, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరియా దుర్వినియోగం కాకుండా చూడాలి జిల్లా కలెక్టర్



**వికారాబాద్, ఆగస్టు 28(నినాదం ) :** యూరియా దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లాలో యూరియా లభ్యత, నానో యూరియా వాడకం, చెక్ పోస్ట్ ల ఏర్పాటు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా బ్లాక్ మార్కెట్ కాకుండా జాగ్రత్త తీసుకోవాలని, యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదనే భరోసా ఇవ్వాలన్నారు. రైతులకు యూరియా లభ్యతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందుబా టులో ఉంచాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 20124 మెట్రిక్ టన్నుల యురియా సరఫరా చేయడం జరిగిందని, వారం రోజుల్లోగా జిల్లాకు అదనంగా 640 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉందని ఆయన తెలిపారు. మండల సొసైటీల్లో 184 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అదేవిధంగా ప్రైవేటు డీలర్ల వద్ద 596 బట్టి టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ సొసైటీ లకు 100 మెట్రిక్ కన్నుల యూరియాను తరలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు యూరియా విక్రయ కేంద్రాల వద్ద ఉంటూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ రైతులకు యూరియా అందే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా నుండి యూరియా అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించకుండా ఉండేందుకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులను నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి యూరియా ఇతర ప్రాంతాలకు తరలకుండ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నానో యూరియా వాడకంపై రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, ఏడిఏ సందీప్ కుమార్, ఏడిలు సౌభాగ్య లక్ష్మి, శంకర్ నాయక్, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి



## వినాయకుడి పూజలో పాల్గొన్న భీమ్ భరత్

**చేవెళ్ళ ఆగస్టు 28(నినాదం):** విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ అన్నారు. గురువారం చేవెళ్ళ పట్టణ కేంద్రంలోని వెంకట రమణ కాంప్లెక్స్ మండపంలో కొలువుదీరిన శ్రీ శ్రీ మహా వినాయకునికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం కుంచం కుమార్ సేట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐక్యత, భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులను అందించా లని విఘ్నేశుడిని ఆకాంక్షించారు. ప్రజలందరికీ రెండవ రోజు వినాయక నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుక్కన్నగారి శ్రీకాంత్ రెడ్డి , కుంచం కుమార్ సెట్ కుంచం శ్రవణ్ కుమార్ విజయ్ సెట్ రవీందర్ గౌడ్ ఇబ్రహీంపల్లె మంగలి కుమార్ చేగురి మాధవ్ రెడ్డి , బండారి గోపాల్ రెడ్డి, సాలె శ్రీకాంత్ అల్లాడ హరిశ్వర్ రెడ్డి ,బీర్ల మల్లేష్ యాదవ్, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు శ్రద్ధాంజలి

**కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర రావు**



**కాప్రా ఆగస్టు 28 (నినాదం) :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ స్ట్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో గురువారం కమలానగర్ కార్యాలయంలో విద్యుత్ అమరవీరుల దినోత్సవం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు జె. చంద్రశేఖర రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర రావు మాట్లాడుతూ నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఆదేశాలకు అనుగుణంగా విద్యుత్ సంస్కరణల పేరిట ప్రజలపై విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచడం వలన విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా దీర్ఘకాలం పోరాటంతో బషీర్ బాగ్ లో చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా అతి కిరాతకంగా లాటి చార్జి చేసి కాల్పులు జరిపి ముగ్గురుని పొట్టన పెట్టుకోవడమే కాకుండా అనేకమంది గాయాలకు కారణమైన ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటం మరువలేమన్నారు. ఆనాడు అమరులైన అమరవీరుల కు జోహార్లు అర్పించారు. అనంతరం సీనియర్ నాయకులు గొడుగు యాదగిరిరావు అమర వీరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి రావు మాట్లాడుతూ విద్యుత్ పోరాటం ప్రపంచ బ్యాంకు నిబంధనలకు వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ప్రజా పోరాటంగా మారిందని తెలిపారు. ఈ పోరాటం అనేక ఉద్యమాలకు ప్రోత్సహించిందని ఆనాడు తన కుటుంబాన్ని యావత్తు ఉద్యమంలో పాల్గొని గాయాలతో ఆసుపత్రిపాలు అయ్యామని తెలిపారు. అయినప్పటికీ అది ఎంతో గర్వంగా భావిస్తున్నామన్నారు. అనంతరం అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ, శివన్నారాయణ, జోగారావు, జి. శ్రీనివాస్, దుర్గా చారి, నాగరాజు , ఉన్నికృష్ణన్, శ్రీనివాస్, శ్రీనివాసరావు, బాబురావు, ప్రసాద్, గణేష్, తదితరులు కార్మిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు

**ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తా : ఎమ్మెల్సీ**





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 28 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని ఎమ్మెల్సీ షంబి పూర్ రాజు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువ కులు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూ లంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళున్నామని తెలియజే శారు.అనంతరం గణపతి ఉత్సవాలలో భాగంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**కొడంగల్, ఆగష్టు 28(నినాదం) :** బొంరాస్ పేట్ మండలం లోని మదన్ పల్లి గ్రామానికి చెందిన రాస్నం వెంకటయ్య(36) అనే వ్యక్తి ఈనెల 24వ తేదీన పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఎస్సై బాల వెంకట రమణ తెలిపారు.వివరాల్లోకి వెళితే గత 15 రోజులు గా ఎలాంటి పనులు చేయకుండా మధ్యపానం తాగుతూ వృధాగా గడపడం తో తన భార్య విజయ లక్ష్మి మందలించడంతో విరక్తి చెందిన రాస్నం వెంకటయ్య తన ఇంటి వెనకాల దాచిన పురుగుల మందు తాగి వచ్చి, తాను పురుగుల మందు తాగినట్లు తెలిపారు.వెంటనే అతడిని తాండూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అక్కడి డాక్టర్ల సూచన మేరకు హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్ళగా చికిత్స పొందుతూ,గురువారం వేకువజామున ఆసుపత్రిలో నే ప్రాణాలు కోల్పోయాడు.మృతుని భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.